

నిష్పక్షపాత వార్తల నిజదర్పణం

22 ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 14-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 42 రూ॥ 6.00




# టెండర్ పాడిన లారీలు ఎక్కడ?

## రాని లారీలకు బిల్లులు.. అధికారుల జేబుల్లోకి కోట్లు!

## వడ్ల కొనుగోలులో ఏటా ఇదే దోపిడి!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888





- అధికారులే ట్రాన్స్ పోర్ట్ బినామీలు?
- డి ఏంల చేతుల్లేనే లారీల లెక్కలు!
- అన్ని లెక్కలు కాగితాల మీదనే...
- లారీలు మాత్రం కనిపించడం లేవాయే!
- లారీలు..రైతు గోసలు!







హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రతి సీజన్ రైతులు పండించిన వరిని సేకరించక తప్పడం లేదు. అందుకోసం పెద్దఎత్తున ప్రభుత్వం ఖర్చు చేయక తప్పడం లేదు. సకాలంలో వరి కొనుగోలు చేయక తప్పడంలేదు. అందుకోసం వ్యవస్థలన్నింటినీ సమాయత్తం

- అధికారులు.. లాలూఛీలు!
- ప్రభుత్వానికి అప్రతిష్టలు!
- ఏటేటా ఇవే ఇబ్బందులు.. అధికారులు ఏం చేస్తున్నట్లు!
- కోట్ల రూపాయలు ఏటా కొల్ల గొడుతున్నారు!
- ప్రభుత్వానికి నామం పెడుతున్నారు?
- దశాబ్దాలు గడుస్తున్నా సమస్య పరిష్కారం ఎందుకు కావడం లేదు!
- సమస్యలు లేకుండా చేయాలనే చిత్త శుద్ధి ఎందుకు లేదు!
- సమస్య పరిష్కరిస్తే అధికారుల జేబులు నిండవు!
- తెలంగాణ వ్యాప్తంగా వరి పంటపై కచ్చితమైన లెక్కలున్నాయి!
- ఏ ఊరిలో ఎంత వరి పండిస్తున్నారో రికార్డులున్నాయి.
- ప్రతి జిల్లా లెక్కలు అధికారులకు అందుబాటులోనే వున్నాయి.
- రోజుల తరబడి రైతులు ఎందుకు ఎదురు చూస్తున్నారు?
- ఆఖరుకు రైతులనే ట్రాక్టర్లు తెచ్చుకొమ్మని ఎందుకు చెబుతున్నారు!
- టెండర్ పాడిన లారీలు ఎక్కడ తిరుగుతున్నాయి!

- జిల్లా వ్యాప్తంగా వరి సేకరణకు ఎన్ని లారీలు అవసరమో అధికాలకు తెలుసు!
- దాని ప్రకారమే లారీలను ట్రాన్స్ పోర్ట్ కోసం టెండర్ ప్రకటిస్తున్నారు!
- ట్రాన్స్ పోర్ట్ టెండర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు!
- అయినా వడ్లు కల్లాలలోనే ఎందుకుంటున్నాయి!
- ఐకేపీ సెంటర్లు దాటి మిల్లులకు ఎందుకు చేరలేక పోతున్నాయి!

చేయక తప్పడం లేదు. వరి కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేయక తప్పడం లేదు. ఏది తప్పడం లేదు. అందులో ప్రతి సారి ప్రభుత్వం విమర్శలు పాలు కాక తప్పడం లేదు. ప్రతిపక్షాలు ప్రశ్నించక తప్పడం లేదు. రైతుల ఆగ్రహం తప్పడం లేదు. ఇంత చేసినా ప్రభుత్వానికి మంచి పేరు రావడం లేదు. దీనంతటికీ కారణం ఎవరు? రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంత చేస్తున్నా..ఎంత చేసినా విమర్శలు తప్పడం లేదు. ఆరోపణలు గుప్పించకుండా ప్రతిపక్షాలు వుండడం లేదు. తొలకరి నుంచి మొదలు నారు పోసే నాటి నుంచి పండిన వరి పంటలో ఆఖరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తూనే వుంది. ప్రభుత్వం వద్ద డబ్బులు లేకున్నా బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చి మరీ రైతుల ఖాతాల్లో ఆలస్యం కాకుండా సొమ్ము జమ చేస్తూనే వుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొనుగోలు విషయంలో ఎన్ని రకాల ఆరోపణలు వచ్చినా, రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు పడలేదన్న మాట మాత్రం ఏ ఒక్క రైతు నోటి నుంచి రాలేదు. ప్రతిపక్షాలకు ఆ అవకాశం చిక్కలేదు. కాని కొనుగోలు వ్యవహారంలో మాత్రం రేవంత్ సర్కారును ఇరుకున పెడుతున్నది ఎవరు? రేవంత్ సర్కారుపై విమర్శలు రావడానికి కారణమౌతున్నది ఎవరు? అని ఆలోచిస్తే సివిల్ సప్లైకి చెందిన అదికారులే ప్రభుత్వం మీద నిందలకు కారనమని తేలుతోంది. సివిల్ సప్లయ్ శాఖలో ఉన్నత స్ధానాల్లో వున్న డిఎంలు, జిల్లా జాయింట్ కలెక్టర్ల మూలంగానే ప్రభుత్వం ఆరోపణలు ఎదుర్కొంటోంది. అనర్ధాలు జరుగుతున్నాయి. ఏటా రెండు సీజన్లలో వరి ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి వుంటుంది. ఆ వరి కొనుగోలు సమయానికి ముందే రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌పోర్టు టెంటర్లు పిలుస్తారు. అందుకే అవసరమైన అడ్వాన్సులు కూడా ఇస్తుంటారు. అయినా కొనుగోలులో ఆలస్యమే కాదు..నిర్ణీత సమయంలో కొనుగోలు జరక్కుండా జాప్యం జరుగుతూ వుంది. రైతుల్లో ఆగ్రహానికి కారణమౌతుంది. ప్రతిపక్షాల రాజకీయానికి దారి తీస్తోంది. రైతులతో కలిసి, రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలకు వీలు కల్పించినట్లౌవుతుంది. దీనంతటకీ కారణం కేవలం అదికారులు మాత్రమే? వడ్ల కొనుగోలు కోసం ప్రభుత్వం లారీల టెండర్లును పిలుస్తారు. అదంతా జిల్లా స్ధాయిలో డిఎం స్ధాయి అదికారులు చూసుకుంటారు. వడ్లు కళ్లాలకు వచ్చే సమయం వరకు లారీలు రెడీగా వుండాలి. ప్రతి గ్రామంలో ఖరీఫ్, రబీ సీజన్‌లలో ఎంత పంట వేస్తున్నారనే దానిపై ఖచ్చితమైన లెక్కలుంటాయి. దాంతోపాటు ప్రతి మండలం, జిల్లా స్ధాయి, రాష్ట్ర స్ధాయి వరకు ఖచ్చితమైన సమాచారం పొందు పర్చబడి వుంటుంది. ముఖ్యంగా గత పదేళ్ల సమయంలో వరి సాగు ఎలా పెరిగిందో లెక్కలున్నాయి. ఎంత సాగౌతుందో లెక్కలున్నాయి. ఏటా ఎలా సాగు పెడుతుందో లెక్కలున్నాయి. పెరిగిన సాగు విస్తీర్ణంపై పూర్తి వివరాలు పొందుపర్చబడి వున్నాయి. సీజన్ ప్రారంభంలోనే ఈ వివరాలు గ్రామ స్ధాయి నుంచి అదికారులు సేకరిస్తూనే వున్నారు. వరి పంట ఎంత చేతికొస్తుందో అన్నదానిపై కూడా పూర్తి లెక్కలు తేల్చబడే వున్నాయి. దానికి అనుగుణంగా లారీలను సిద్దం చేస్తుంటారు. లారీ టెండర్లును పిలుస్తుంటారు. అందులో ఒకటో, రెండో లారీలు సమయానికి రాలేదంటే పెద్ద విషయం కాదు. కాని లారీ టెండర్లు పిలిచి అన్నీ సిద్దం చేసుకున్నా ఎందుకు లారీలు రావడంలేదు. కల్లాలనుంచి ఎందుకు వడ్లు ఎత్తుడం లేదు? ఆఖరు నిమిషంలో అదికారులు ఎందుకు రైతులు ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. రైతులకు రవాణా ఖర్చులు ఇస్తామని ఎందుకు వెల్లడిస్తున్నారు? ఇది వ్యవస్థ లోపమా? లేక అధికారుల పైత్యమా? అంటే లంచాలకు అలవాటు పడిన అదికారులు అటు రైతులు, ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని చేస్తున్న మోసమని చెప్పక తప్పదు. వందల కోట్లు మింగుతున్నారని చెప్పక తప్పదు. అవును..లారీల టెండర్ల వ్యవహారంలో కోట్ల రూపాయలు దిగమింగుతున్నది అదికారులే అనే విషయాలు బైటకు వస్తున్నాయి. లారీల టెండర్ల విషయంలో బినామీలను ఏర్పాటు చేసుకొని అదికారులే ఈ మోసాలకు తెగబడుతున్నారు. లారీల టెండర్ల పేరుతో కొంత మంది తమ బినామీలను ఏర్పాటు చేసుకొని లారీలను సమకూర్చుతున్నట్లు రికార్డులు సృష్టిస్తారు. లారీ యూనియన్లతో మాట్లాడుకొని లారీల నెంబర్ల లిస్టులను తీసుకుంటారు. ఆ లారీలను వడ్లు ఎత్తేందుకు సమాయత్తం చేస్తున్నట్లు రికార్డులు తయారు చేస్తారు. కాని ఆ లారీలు వుండవు. కల్లాల వద్దకు రావు. ఆ నెంబర్ కల్గిన లారీలు ఎక్కడో మైనింగ్ పనుల్లో బిజీగా వుంటాయి. మైనింగ్ రవాణాలో తిరుగుతుంటాయి. కాని వడ్ల కొనుగోలులో కల్లాలో వున్నట్లు, వడ్లు రవాణా చేస్తున్నట్లు మాత్రం లెక్కలుంటాయి. పైగా రెండు మూడు లారీలకు కూడా ఒకే నెంబర్ వుంటుంది. అలాంటి లారీలను ఒక వేళ పట్టుకున్నా ఆ లారీలు వడ్ల రవాణాలో వున్నట్లు తప్పుడు ధృవపత్రాలు సృష్టిస్తారు. ప్రభుత్వం సొమ్ముకు కన్నం వేస్తుంటారు. ఇలా ప్రతి సీజన్‌లో కొన్ని వందల కోట్లు జిల్లాల సివిల్ సప్లై అదికారులు దోచుకుంటున్నారు. పైకి మాత్రం తమకు ఏ పాపం తెలియదనట్లు నటిస్తుంటారు. వాటాలు పంచుకుంటారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తున్నా అధికారులు అందుకు సహకరించడం లేదు. దాంతో ప్రభుత్వం రైతుల చేత ఆరోపణలు ఎదుర్కొవాల్సి వస్తుంది. గత నెల రోజులుగా వడ్లు చాలా ప్రాంతాల్లో కల్లాలకు వచ్చి చేరుకున్నాయి. అయినా వాటి కొనుగోలు వేగం అందుకోవడం లేదు. రైతులు రాస్తారోకో చేయడం వంటివి చేస్తున్నారు. ఇలా రైతుల ఆగ్రహం తీవ్రతరం అయిన తర్వాత అదికారులు చావు కబురు చల్లగా చెప్పినట్లు, రైతులు సొంతంగా ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తారు. రైతులు ట్రాక్టర్ల ద్వారా తెచ్చిన వడ్లకు ట్రాక్టర్ కిరాయి చెల్లించి, అదికారులు లారీలలో వడ్లు సేకరించినట్లు లెక్కలు రాసుకుంటారు. ట్రాన్స్‌పోర్టు కిరాయిల లెక్కలన్నీ జేబులు నింపుకుంటున్నారు. రేవంత్ సర్కారు రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగొద్దు. కొనుగోలులో జాప్యం చేయొద్దని ఎన్ని ఆదేశాలు జారీ చేసినా అధికారులు హడావుడి తప్ప మరేం కనిపించదు. రైతులు ఫోన్లు చేసినా సమాధానం చెప్పే దిక్కుండదు. అందుకే గత ఇరవై రోజులుగా వడ్ల కొనుగోలు గందరగోళంగా మారింది. ఈసారి అదికారులు మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇదే సరైన సమయమని ప్రతిపక్షాలు రంగంలోకి దిగి రాజకీయం చేస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా తేరుకోవాలి. జిల్లాల వారిగా జాయింట్ కలెక్టర్లు, డిఎంలు సాగిస్తున్న అక్రమ వ్యవహారం అంతు చూడాలి. ఏ జిల్లాలో ఎన్ని లారీలు ఎవరు టెండర్ పలిచారు? ఎన్ని లారీలు వచ్చాయి? వచ్చిన లారీలు ఎన్ని? రాని లారీలు ఎన్ని? రాకున్నా వచ్చినట్లు రికార్డుల్లో నమోదైన లారీలు ఎన్ని? ట్రాక్టర్లలో రైతులు ఎక్కడెక్కడ వడ్లు తరలించారు. అనే విషయాలపై ఆ శాఖ రాష్ట్ర స్ధాయి అధికారులు దృష్టిపెడితే డిఎంల బాగోతం బైట పడుతుంది. ఏటా వందల కోట్లు ఎలా మాయమైపోతున్నాయో తేలిపోతుంది.

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

గురువారం 14-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 42 రూ॥ 6.00



నేటిధాత్రి®

# 22వ వసంతపు తోరణం

## చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది “అక్షరం”

“నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో “21 మైలు రాళ్లు ” దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **“22 వ వసంతం”** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

**“నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో**

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

**Corporate Office Address :**

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



నిష్పక్షపాత వార్తల నిజదర్పణం
నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY
గురువారం 14-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 42 రూ॥ 6.00



# తహసీల్దార్ చుట్టూ 'హరితవనం' ఉచ్చు?






## హెచ్.ఎస్.ఎస్ ఇన్‌ఫ్రా ఆగడాలకు అడ్డుకట్టేది?

## నాగల్ గిద్దలో భూ ఆక్రమణలు?




•ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి!




•అక్రమ వెంచర్‌కు రెవెన్యూ అండదండలు?

•"హరితవనం" వెంచర్‌లో అక్రమాల పరంపర!

•దళితుల భూమిని ఆక్రమించి రోడ్డు... పి.ఓ.టి చట్టానికి తూట్లు!

అసైన్డ్ ల్యాండ్స్ ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్ యాక్ట్ – – 1977 ప్రకారం అసైన్డ్ భూమిని వ్యవసాయేతర అవసరాలకు వాడడం, విక్రయించడం, ఆక్రమించడం నిషేధం. అయినప్పటికీ పి.ఓ.టి చట్టాన్ని ఉల్లంఘించి రోడ్డు నిర్మించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.
గతంలో ఇదే భూమిపై రెవెన్యూ అధికారులు సర్వే చేసి అక్రమ రోడ్డును మూసివేయించారు. అయితే ఇప్పుడు అదే స్థలంలో మళ్లీ రోడ్డు నిర్మించి ప్లాట్ల విక్రయాలు సాగిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది.
"అప్పట్లో అక్రమమని తేల్చిన అధికారులే ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదు. పి.ఓ.టి

•పి.ఓ.టి చట్టం అధికారులకు చుట్టమైందా?

•గతంలో సర్వే చేసి రోడ్డు మూసేసిన అధికారులే ఇప్పుడు మౌనం!

•అప్పుడు అక్రమమని తేల్చిన అధికారులు.. ఇప్పుడు సక్రమమెలా అయింది?

•తహసీల్దార్ మారితే చట్టం మారుతుందా? •తహసీల్దార్‌కు చట్టాలపై పట్టింపు లేదా?

•చూసీ చూడనట్లున్న తహసీల్దార్ కార్యాలయం! •నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్న అధికారులు!

•అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి?

•అవినీతి అధికారులపై ఏసీబీ కొరడా ఝుళిపిస్తున్నా మారని తీరు!

•అధికారుల మౌనం రియల్టర్లకు వరం! •నాలా లేకుండానే ప్లాట్ల విక్రయాలు!

•వ్యవసాయ భూమిలో రాళ్లు వేసి ప్లాటింగ్ చేయవచ్చా?

•రూ.30 లక్షల వరకు నాలా ఎగవేతపై 50 శాతం జరిమానా ఎక్కడ?

•గజాల్లో అమ్మకాలు చేసి గుంటల్లో రిజిస్ట్రేషన్లు చేయవచ్చా?

•1 గుంట, 2 గుంటలకూ యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు!

•పంచాయతీ రాజ్ చట్టాన్ని తుంగలో తొక్కుతున్న వైనం!

•గ్రామపంచాయతీకి రావాల్సిన 10 శాతం గిఫ్ట్ భూమి ఎక్కడ?

•పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ శూన్యమా?

•అక్రమ ప్లాటింగ్‌లపై డీపీవో చర్యలేవి?

•"ఫామ్‌ల్యాండ్ కొనొద్దు.. అమ్మొద్దు" అంటూ హైడ్రా హెచ్చరికలు!

•అయినా మారని రియల్ ఎస్టేట్ మోసగాళ్లు!

•డీటీసీపీ / హెచ్ఎండీఏ కంటే ఫామ్‌ల్యాండే మిన్న అంటూ ప్రచారం!

•రేరా నిబంధనలు అవసరం లేదా?

•భవిష్యత్తులో కస్టమర్లకు పొజిషన్ సాధ్యమేనా?

•తస్మాత్ జాగ్రత్త.. 'హరితవనం'లో పెట్టుబడి పెడితే మునిగిపోవాల్సిందే!

•అక్రమ వెంచర్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానికుల డిమాండ్!

నేటిధాత్రి, సంగారెడ్డి :
సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలం మోర్గి గ్రామ పరిధిలో రియల్ ఎస్టేట్ దందా నిబంధనలను చెరిపేస్తోంది. సర్వే నంబర్ 16లో 'హెచ్.ఎస్.ఎస్ ఇన్‌ఫ్రా' ఆధ్వర్యంలో వెలిసిన "హరితవనం" వెంచర్ అక్రమాల పుట్టగా మారింది. ప్రభుత్వ చట్టాలను, భూ నియమాలను తుంగలో తొక్కుతూ పలు అక్రమాలు చోటుచేసుకుం టున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల ముందే నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నా సంబంధిత శాఖలు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నాయని గ్రామస్థులు మండిపడుతున్నారు.

**పి.ఓ.టి చట్టాన్ని ఉల్లంఘిస్తూ అసైన్డ్ భూమిపై అక్రమ రోడ్డు నిర్మాణం:**
దళితులకు కేటాయించిన సర్వే నెం. 23 అసైన్డ్ భూమిని వెంచర్ నిర్వాహకులు ఆక్రమించి వెంచర్‌లోకి వెళ్లేందుకు రోడ్డు వేశారని ఆరోపణలు ఉన్నాయి.

చట్టం అధికారులకు చుట్టమైందా? తహసీల్దార్ మారితే చట్టం మారుతుందా?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

మిగతా 12 లో



# నేటిధాత్రి

22 ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



గురువారం 14-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 42 రూ॥ 6.00




## ఎయిర్ ఇండియా సంచలన నిర్ణయం

### పలు అంతర్జాతీయ సర్వీసులు నిలిపివేత

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పలు అంతర్జాతీయ విమాన సర్వీసులను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇంధన ధరల పెరుగుదల, గగనతల ఆంక్షల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

ఈ మేరకు మొత్తం ఆరు ప్రధాన అంతర్జాతీయ మార్గాల్లో విమానాలను నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటన జారీ చేసింది. ఢిల్లీ–చికాగో, ముంబై–న్యూయార్క్, ఢిల్లీ–షాంఘై, చెన్నై–సింగపూర్, ముంబై–ఢాకా, ఢిల్లీ–మాలే రూట్లలో సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయం జూన్ నుంచి ఆగస్టు మధ్యకాలంలో అమలులో ఉంటుందని తెలిపింది.

నష్టాల దృష్ట్యా ఇప్పటికే కొన్ని మార్గాల్లో సర్వీసులను ఎయిర్ ఇండియా తగ్గించింది. ఆ నిర్ణయాన్ని మరికొన్ని రూట్లకు విస్తరిస్తూ తాజాగా ప్రకటన జారీ చేసింది.

దీని ప్రకారం ఎయిర్ ఇండియా సంస్థ ప్రతి నెలా 1,200కు పైగా అంతర్జాతీయ విమాన సర్వీసులను నడపనుంది. వీటిలో ఉత్తర అమెరికాకు వారానికి 33, ఐరోపాకు 47, యూకేకు 57, ఆస్ట్రేలియాకు 8, ఫార్ ఈస్ట్, ఆగ్నేయాసియా, సార్క్ దేశాలకు 158 విమానాల చొప్పున నడవనున్నాయి. అలాగే మారిషస్‌కు వారానికి ఏడు విమాన సర్వీసులు ఉన్నట్లు పేర్కొంది. కాగా, నష్టాల దృష్ట్యానే ఎయిర్ ఇండియా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



## హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

- ఫ్యూచర్ సిటీలో ఊబర్ కార్పోరేట్ ఆఫీస్
- సీఎం రేవంత్‌రెడ్డితో భేటీలో సిఇవో దారా ఖోస్రోషాహి వెల్లడి



హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు. పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశంలోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. సీఎం సూచనపైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## అమరావతితో పాటే విశాఖ అభివృద్ధి

- అక్కడ ఇప్పటికే అనేక సంస్థలు రాక
- టెక్నాలజీ హబ్‌గా రాయలసీమ
- తిరుపతిలో ఏరోస్పేస్ సిటీ అభివృద్ధి
- కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు
- కిమ్స్ ఆసుపత్రి శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు



అమరావతి, నేటిధాత్రి:
అభివృద్ధి విషయంలో ఒక్క అమరావతిపైనే శ్రద్ధ పెట్టట్లేదని, విశాఖను కూడా విశ్వనగరంగా అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖను ఐటీ పరంగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే అనేక ప్రాజెక్టులు అక్కడికి వచ్చాయని తెలిపారు. రాజధాని ప్రాంతంలో కిమ్స్ ఆసుపత్రి, వైద్య విశ్వవిద్యాలయం నిర్మాణానికి బుధవారం సీఎం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు.

"రాయలసీమను రత్నాల సీమగా మారుస్తున్నాం. ఆ ప్రాంతానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ఏరోస్పేస్ హబ్‌గా అనంతపురం మారబోతోంది. రాయలసీమ టెక్నాలజీ హబ్‌గా తయారవుతోంది. తిరుపతిలో ఏరోస్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు కాబోతున్నాయి. శ్రీ సిటీ ఇండస్ట్రియల్ హబ్‌గా తయారైంది" అని వివరించారు.

ఇకపోతే కిమ్స్ అధినేత భాస్కర్‌రావు ఒక విజన్ ఇచ్చారని, 2027 మే 13న కిమ్స్ ఆసుపత్రిని ప్రారంభిస్తామని చెప్పారని సీఎం తెలిపారు. 2028 ఆగస్టు 15 కంటే ముందే విశాఖలో గూగుల్ తన కార్యకలాపాలు ప్రారంభిస్తుందని అన్నారు.

2028 డిసెంబరులోపు ఫేజ్–1 పూర్తి చేయాలని ఆర్సెల్లార్ మిత్తల్‌కు ఆదేశాలు ఇచ్చామని, ఎలాంటి అనుమతులు కావాలన్నా త్వరగా ఇస్తామని తెలిపారు. లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తామని చెప్పారు. వైద్యులు కూడా ఏఐ నేర్చుకుంటున్నారని, లక్ష మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేదే తమ ప్రభుత్వ ఆలోచన అని వెల్లడించారు.

ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు ఇక్కడి నుంచే ఉండాలని ఆకాంక్షించారు. డిసెంబరు నాటికి భారత్‌లో క్వాంటం కంప్యూటింగ్‌కు చిరునామాగా అమరావతి అవుతుందని చంద్రబాబు అన్నారు.

విదేశాలపై ఆధారపడకుండా గ్రీన్ ఎనర్జీని మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేసుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రతి పొలంలో, ఇంటిపైనా సోలార్ రూఫ్‌టాప్ వంటి విద్యుదుత్పత్తి కేంద్రాలు తీసుకొస్తామని చెప్పారు.

పశ్చిమాసియా యుద్ధం వల్ల పెట్రోల్, గ్యాస్, డీజిల్ కొరత వచ్చిందని, భవిష్యత్తులో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం పెరుగుతుందని, ప్రభుత్వంలో కూడా తీసుకొస్తామని తెలిపారు. 10 కార్లతో కాన్వాయ్‌గా రావడం ఫ్యాషన్ అయిందని, సెక్యూరిటీ అర్థవంతంగా ఉండాలని సూచించారు. హాలిడే వస్తే విదేశాలకు వెళ్తున్నారని, మంచి పర్యాటక ప్రదేశాలు మన దేశంలోనే ఉన్నాయని పేర్కొన్నారు. అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు మన రాష్ట్రంలోనే ఉన్నాయని చెప్పారు. గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుందని సీఎం అన్నారు.

కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## భారీగా తగ్గిన ప్రధాని కాన్వాయ్ వాహనాలు

- ఇంధన పొదుపుకోసం రెండు కార్లతో మోదీ పయనం
- ఢిల్లీ వీధుల్లో కనిపించిన దృశ్యాలు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగానే తన భద్రతా కాన్వాయ్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన భద్రతా కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను భారీగా తగ్గించారు. ఇంధన పొదుపు కోసం కాన్వాయ్‌లో 50 శాతం వాహనాలను తగ్గించాలని ఆదేశించిన కొద్ది గంటల్లోనే అమలు చేశారు. ప్రస్తుతం కేవలం రెండు కార్ల కాన్వాయ్‌తోనే ప్రధాని ప్రయాణం చేస్తున్నారు.

ప్రధాని మోదీ కాన్వాయ్‌లో కేవలం రెండు వాహనాలు మాత్రమే కనిపించడం చర్చనీయాంశమైంది. ఢిల్లీ వీధుల్లో ప్రధాని మోదీ కాన్వాయ్‌కు సంబంధించిన దృశ్యాలు కనిపించాయి. వీటికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయని, ఏడాది పాటు పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఇంధన వినియోగాన్ని తగ్గించడం లక్ష్యంగా తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని ఆయన ఆదేశించారు. ప్రధానికి భద్రత కల్పించే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్‌పీజీ) కాన్వాయ్‌లో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్యను పెంచాలని కూడా ప్రధాని సూచించినట్లు సమాచారం. ఇందుకోసం కొత్త వాహనాలు కొనొద్దని ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్‌లతో పాటు పలువురు మంత్రులు కూడా తమ అధికారిక కాన్వాయ్‌లలో వాహనాల సంఖ్యను తగ్గించుకున్నారు. అనవసర ప్రయాణాలను తగ్గించాలని, జాతీయ వనరులను పరిరక్షించాలని ప్రధాని ఇటీవల పిలుపునిచ్చిన నేపథ్యంలో బాధ్యతాయుతమైన ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం, పరిపాలనాపరమైన పొదుపు చర్యలు చేపట్టడం వంటి విస్తృత ప్రయత్నాలలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు.

## విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

- తమిళనాడు అసెంబ్లీలో 144 మంది మద్దతు
- విశ్వాస పరీక్షను బహిష్కరించిన డీఎంకే
- అన్నాడీఎంకే చీలిక వర్గం టీవీకేకు అనుకూల ఓటు
- ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామన్న సీఎం విజయ్



చెన్నై, నేటిధాత్రి:
తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలు కూడా విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాస పరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ ఫిగర్ కూడా తగ్గింది. ఈ క్రమంలో సీఎం విజయ్ బలపరీక్షలో సులభంగా విజయం సాధించారు.

ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకుని ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరఫున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులను ఆశించడం లేదన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ బదులిచ్చారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. "మా ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగుతుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. అందరికీ సామాజిక న్యాయం అందించే బాధ్యత మాది" అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్డీ నియామకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ దానిని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారిగా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది.

అంతకుముందు చర్చ సందర్భంగా శాసనసభలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిస్వామి మాట్లాడుతూ విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కలవడం సమంజసం కాదన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని, తమ ఎమ్మెల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. అయితే ఈ వ్యాఖ్యలను అన్నాడీఎంకే రెబెల్ వర్గం ఎమ్మెల్యేలు ఖండించారు. తామంతా విజయ్‌కే మద్దతిస్తామని రెబెల్ వర్గం నేత వేలుమణి స్పష్టం చేశారు.

ఇక చర్చలో డీఎంకే ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. "ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి, రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. మా కూటమిలోని పార్టీలు మద్దతు ఇవ్వడం వల్లే విజయ్ గట్టెక్కుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేల కొనుగోళ్లకు పాల్పడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోంది" అని ఉదయనిధి విమర్శించారు. విజయ్‌ను రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. విశ్వాస పరీక్ష సందర్భంగా అన్నాడీఎంకే మద్దతును కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు డీఎంకే అమలు చేసిన పథకాలను కొనసాగించాలని కూడా డిమాండ్ చేశారు. అనంతరం బలపరీక్ష ఓటింగ్‌లో తాము పాల్గొనబోమంటూ సభ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు.

234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలుపొందింది. ఇందులో విజయ్ రెండు చోట్ల పోటీ చేశారు. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 స్థానాల్లో గెలిచాయి. కాంగ్రెస్ 5, పీఎంకే 4, ఐయూఎంఎల్ 2, సీపీఐ 2, వీసీకే 2, సీపీఎం 2, బీజేపీ 1, డీఎండీకే 1, ఏఎంఎంకే 1 స్థానంలో విజయం సాధించాయి.



## నేడు ఏపీ కేబినెట్ భేటీ

### పలు కీలక అంశాలపై చర్చ

అమరావతి, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం కేబినెట్ భేటీ జరగనుంది. ఉదయం 10:30 గంటలకు ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశం కానుంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పొదుపు పిలుపు, తీసుకోవాల్సిన చర్యలపై సీఎం, మంత్రులు ప్రత్యేకంగా చర్చించనున్నారు. అనంతరం దీనిపై అధికారులు, మంత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేసే అవకాశం ఉంది.

ఏపీలోని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అంశంపైనా మంత్రిమండలిలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. 17వ ఎస్ఐపీబీ ఆమోదించిన పలు అంశాలపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు. మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది.

విశాఖలో రూ.1 లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్‌కు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆమోదం ఇవ్వనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ గ్రూప్ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేయనుంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవాహన తయారీ పరిశ్రమకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. పలు కీలక సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రిమండలి ఆమోదం తెలపనుంది.


## ప్రేమ పేరుతో లేడీ కానిస్టేబుల్‌ను నమ్మించిన ఎస్ఐ

### పెళ్లి మాట వచ్చేసరికి ముఖం చాటేశాడు!

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పోలీస్ పరిధిలో ఓ ఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ మధ్య ప్రేమ వ్యవహారం వివాదంగా మారింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి దగ్గరైన ఎస్ఐ.. చివరకు పెళ్లి విషయానికి వచ్చేసరికి మాట మార్చడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది.

#### విధి నిర్వహణలో పరిచయం.. ప్రేమగా మారిన బంధం

2018 బ్యాచ్‌కు చెందిన ఎస్ఐ సురేష్ కుమార్ ప్రస్తుతం కొల్లూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నాడు. అతడికి కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న మహిళా కానిస్టేబుల్‌తో పరిచయం ఏర్పడింది. కాలక్రమేణా ఇద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగి ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడంతో మహిళా కానిస్టేబుల్ అతడిని పూర్తిగా నమ్మినట్లు సమాచారం.



#### పెళ్లి ఒత్తిడి.. మొదలైన విభేదాలు

కొంతకాలం తర్వాత పెళ్లి విషయంపై మహిళా కానిస్టేబుల్ ఎస్ఐపై ఒత్తిడి తీసుకురావడంతో పరిస్థితి మారింది. ఎస్ఐ సురేష్ కుమార్ మాత్రం వివిధ కారణాలు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగినట్లు సమాచారం.

తనను మోసం చేస్తున్నాడని అనుమానించిన బాధితురాలు ఎస్ఐని గట్టిగా నిలదీయగా.. అతడు పెళ్లి చేసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసినట్లు తెలిసింది.

#### ఫిర్యాదు నమోదు.. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసిన ఎస్ఐ

దీంతో బాధిత మహిళా కానిస్టేబుల్ కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ లో అధికారిక ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు ఎస్ఐ సురేష్ కుమార్‌ను విచారణకు హాజరు కావాలని ప్రయత్నించినప్పటికీ.. అతడు ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి అందుబాటులో లేకుండా పోయినట్లు సమాచారం.

బాధితురాలు సమర్పించిన ఆధారాల ఆధారంగా ఉన్నతాధికారులు ఎస్ఐ సురేష్ కుమార్‌పై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది.

#### పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశం

ఈ ఘటన ప్రస్తుతం పోలీస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రేమ పేరుతో మోసం చేశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐపై శాఖాపరమైన చర్యలు మరింత కఠినంగా ఉండే అవకాశం ఉందని సమాచారం.

## నీట్‌ను పూర్తిగా రద్దు చేయాలి

### తమిళనాడు సీఎం విజయ్ డిమాండ్



చెన్నై, నేటిధాత్రి:
దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ?ఐజాతీయ అర్హత ప్రవేశ పరీక్ష–యజ?ఐని (నీట్–యజీ) మొత్తానికే రద్దు చేయాలని తమిళనాడు సీఎం విజయ్ డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ కావడం, పరీక్ష రద్దు వంటివి.. వ్యవస్థాగత లోపాలకు నిదర్శనమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మొదటినుంచి నీట్‌ను తమిళనాడు వ్యతిరేకించిన అంశాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ పరీక్షతో గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలలు, తమిళ మాధ్యమానికి చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్లను భర్తీ చేసేందుకు రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి సీఎం విజయ్ విజ్ఞప్తి చేశారు. నీట్ రద్దు చేయడం ద్వారా రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వాలన్నారు.

# ఎన్‌టిఏ వైఫల్యంతో విద్యార్థులకు శాపం !

**దెస్క్, నేటిధాత్రి:** కొందరు మాఫియాతో చేతులు కలపడం వల్లనే పేపర లీకేజీలు జరుగుతున్నాయి. వారిని గుర్తించాలి. కఠినంగా శిక్షించాలి. నీట్ పేపర్ దోషులకు కఠిన శిక్షలు పడితే తప్ప ఇలాంటి తప్పిదాలు పునరావృతం అవుతూనే ఉంటాయి. ఒకప్పుడు టెన్త్ లేదా ఇంటర్ పరీక్ష పేపర్లు లీక్ అయితే సంబంధిత మంత్రి రాజీనామా చేసేవారు. అంతగా నైతిక బాధ్యత వహించేవారు. కానీ నీట్ పేపర్ లీక్ కావడం లక్షల మంది విద్యార్థుల భవితవ్యాన్ని ప్రమాదంలో పడేసింది. దేశంలో వైద్య విద్య పట్టణ ప్రాంతాల్లోని ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారికే అందుబాటులో ఉంది. సామాన్యులు వైద్య విద్య చదివించడం దాదాపు అసాధ్యమైన పరిస్థితి ఏర్పడింది. గతంలో ప్రతి రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకోవడంతో ఇలాంటి బాధలు ఉండేవి కావు. నీట్‌ను తమిళనాడు అస్సలు ఒప్పుకోలేదు. కానీ 2017లో మోడీ ప్రభుత్వం కేంద్రీకరణ విధానాల్లో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఏను తీసుకొచ్చి, రాష్ట్రాల పరిధిలో ఉన్న వైద్య విద్య ప్రవేశార్హత నీట్ లో భాగం చేశారు. అన్ని పరీక్షలను తన చెప్పు చేతల్లో ఉంచుకోవాలన్న మోడీ ప్రభుత్వ విధానంతో లీక్ లు, అవకతవకలు షరా మామలుగా మారిపోయాయి. నీట్ విధానం అన్యాయమని, ఈ విధానాన్ని రద్దు చేసి, వికేంద్రీకరించాలని దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. దాదాపు 400 మందితో ఏర్పడిన ఎన్‌టిఏ నీట్ సహా 46 పరీక్షలను సమన్వయం చేయాల్సి ఉండటం, అందులోనూ అనర్హులు, అక్రమార్కులు భాగస్వాములు కావడం వల్ల ఇవాళ నీట్ పరీక్ష రద్దుకు కారణమయ్యింది. గతంలో నాలుగు సార్లు నీట్, ఒకసారి యుజిసి నెట్ లీక్ కావడమే ఇందుకు నిదర్శనం. 2024లో నీట్ యుజి పరీక్ష అవకతవకలపై బీహార్‌లో అరెస్టులు, సకాలంలో పేపర్ ఇవ్వక పోవడం వల్ల గ్రేస్ మార్క్ లు ఇవ్వాల్సి రావడం సహా ఎన్నో అంశాలు కలకలం రేపాయి. చర్చనీయాంశం అయ్యాయి. పూర్తి భద్రతా ప్రోటోకాల్ పాటించామని, జిపిఎస్ ట్రాక్ చేసిన వాహనాలు, ఎ.ఐ నియంత్రిత సిసి టివి, బయోమెట్రిక్, 5 జి జామర్లు వంటి చర్యలు తీసుకున్నామని ఎన్‌టిఏ చెబుతున్నా అక్రమాలు జరుగుతున్నాయంటే పేపర్ లీక్ మాఫియాను అరికట్టడంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థుల కలలను భగ్నం చేసే పేపర్ లీక్ లను అడ్డుకోకపోగా, కనీసం నోరుమెదపని ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండటం సిగ్గుచేటు. పరీక్షా పే చర్చ అంటూ విద్యార్థులతో చర్చించే ప్రధానికి ఏటా జరుగుతున్న పేపర్ లీక్ లపై కనీసంగా మాట్లాడడం లేదు. అవిశ్రాంతంగా శ్రమించి ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు మరోసారి మానసిక ఒత్తిడి, తల్లిదండ్రులపై ఆర్థిక భారం, అనిశ్చితితో శిక్ష అనుభవిస్తున్నారు. వ్యవస్థ ఇన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంటే మోడీ ఇప్పుడు ఎందుకు మాట్లాడరన్నదే ప్రశ్న. నిజానికి నీట్ పరీక్షను తప్పించి ఆయా రాష్ట్రాలకు మునుపటి మాదిరి ఎంసెట్ నిర్వహించుకునే వెసలుబాటు కల్పిచడం మేలు. లేదా నీట్ వైఫల్యాలపై చర్యలు తీసుకోవాలి. సిబిఐ విచారణకు ఆదేశించినా అది ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది కూడా అనుమానమే. పేపర్ లీక్ పై కేంద్రప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి. విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలి. ఈ నెల 3వ తేదీన నిర్వహించిన నీట్ (యజీ)-2026 పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసింది. పరీక్షను మళ్లీ నిర్వహించటం అనేక మంది విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఇబ్బంది కలిగించే నిర్ణయమేనని చెప్పకతప్పదు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. పరీక్ష రద్దు నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సిన దుస్థితి నెలకొంది. సాధారణంగా ఈ అక్రమాలు గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంటాయి. అయితే, ఈసారి ఏజెంట్లు ఒకర్ని మించి మరొకరు సొమ్ము చేసుకునే ఉద్దేశంతో విచ్చలవిడిగా పేపర్‌ను అమ్మటంతో ఈ వ్యవహారం బయటపడింది.ఇలా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం కేవలం కేంద్ర వైఫల్యంగానే చూడాలి. వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) కుంభకోణాలకు ఆలవాలంగా మారడం గర్హనీయం. ఈ నెల 3న జరిగిన నీట్ యుజి 2026 పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని తేలడంతో పరీక్షను రద్దు చేసి, సిబిఐ విచారణకు జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టిఏ) ఆదేశించింది. పేపర్ లీక్, పరీక్ష రద్దుతో 22 లక్షల మంది విద్యార్థులు అనవసరమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పరీక్షలకు 42 గంటల ముందే రాజస్థాన్‌లోని సీకర్‌లో వాట్సాప్ లో అందుబాటు లోకి వచ్చిన 'అంచనా పేపర' లో కెమిస్ట్రీ, బయాలజీ విభాగాల్లో 120 నుంచి 140 ప్రశ్నలు నీట్ పరీక్షలో వచ్చాయంటే పరీక్ష నిర్వహణలో డొల్లతనం వెల్లడవుతుంది. ఈ పేపర్‌లోని ప్రశ్నలు ప్రిపేరైన విద్యార్థులు 720 మార్కుల్లో 600 వరకు స్కోర్ చేసి ఉండవచ్చన్నది నిపుణుల మాట. ఈ నెల 1 నుండి అంచనా పేపర్ అభ్యర్థులకు చేరిందని, రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకూ విక్రయించారని అధికారులు గుర్తించి, పలువురు నిందితులను అరెస్టు చేశారు. ఏదేమైనా ఇలాంటి విషయాల్లో కేంద్రం కఠినంగా వ్యవహరించాల్సి ఉంది.

# అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ తనిఖీ చేసిన..ఎస్పీ నరసింహ ఐపీఎస్.

**అంతరాష్ట్ర సరిహద్దులో క్షుణ్ణంగా పోలీస్ తనిఖీలు... సూర్యాపేట జిల్లా ఎస్పీ.**

**కోదాడ, నేటిధాత్రి:** తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్య వారధిగా ఉన్న జాతీయ రహదారి 65 పై కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామాపురం వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ ను బుధవారం జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పరిశీలించారు. వరి ధాన్యం, ప్రభుత్వ పంపిణీ బియ్యం, పశువుల రవాణా, మద్యం, ఇసుక, ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా నిర్మూలించడంలో భాగంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ముఖ ద్వారమైన సూర్యాపేట జిల్లా రామాపురం వద్ద అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది రెవెన్యూ ఇతర శాఖల సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారని అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలను



నిర్మూలించడంలో పటిష్టంగా పనిచేస్తున్నామని ఎస్పీ తెలిపారు. చెక్పోస్ట్ వద్ద ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. చెక్పోస్ట్ నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సామాన్య ప్రజానీకానికి సామాన్య ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తనిఖీలు క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ఈ సరిహద్దు చెక్పోస్ట్ నందు పటిష్టమైన నిఘా ఉంచామని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పండిన వరి ధాన్యాన్ని తెలంగాణకు వచ్చి అమ్మకుండా గా ఉంచామని ఎవరైనా ఇలాంటి వాటికి పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ వెంట కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

# పోగొట్టుకున్న మంగళసూత్రం భక్తురాలికి అప్పగింత

**దర్శనానికి వెలుతుండగా జారి పడిపోగా గుర్తించిన సెక్యూరిటీ**

**నంద్యాల, నేటిధాత్రి:** ప్రస్తుత మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. బంగారం కొనడం సామాన్యులకు ఎంతో కష్టంగా మారింది. అలాంటిది.. బంగారు వస్తువు దొరికినప్పటికీ దురాశకు పోకుండా నిజాయితీతో ఆ వస్తువును పోగొట్టుకున్న వారికి అప్పగించారు సెక్యూరిటీ సిబ్బంది. ఈ ఘటన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో చోటు చేసుకుంది.శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనార్థం వచ్చిన ఓ భక్తురాలు ఆలయ ప్రాంగణంలో నడుచుకుంటూ వెళ్తుండగా, ఆమె మెడలోని బంగారు మంగళసూత్రం జారి కింద పడిపోయింది. ఆ సమయంలో అక్కడే విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి మంగళసూత్రం దొరికింది. వెంటనే ఆ బంగారు గొలుసును ఆలయ సూపరింటెండెంట్ గంజి రవికి అప్పగించారు. దీనిపై సమాచారం అందుకున్న చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు వెంటనే అప్రమత్తమై, ఆలయ పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఫుటేజీ ఆధారంగా ఆ ఆభరణం ఎవరికి సంబంధించిందో గుర్తించి, సదరు భక్తురాలిని సంప్రదించారు. ఆమె వద్ద తగిన ఆధారాలను సేకరించిన అనంతరం, అధికారుల సమక్షంలో ఆ బంగారు మంగళసూత్రాన్ని ఆమెకు క్షేమంగా అందజేశారు. తమ విలువైన ఆభరణం తిరిగి లభించడంతో భక్తురాలు ఆనందభాష్పాలతో అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీగా వ్యవహరించిన సెక్యూరిటీ సిబ్బందిని సిఎసఓ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించగా, ఈ విషయం తెలుసుకున్న ఇతర భక్తులు కూడా వారిని కొనియాడారు

# రొయ్యల ఫీడ్ ధరలో ఆక్వా రైతుల కుదేలు

**▶▶వెంటనే రైతులను ఆదుకోవాలి... ▶▶కేంద్రానికి చంద్రబాబు లేఖ..**

**అమరావతి, నేటిధాత్రి:** రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలు పెరగడంతో ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రొయ్యల ఫీడ్ ధరల పెరుగుదల వల్ల రైతులపై పడుతున్న భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రైతుల ఇబ్బందులపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయష్ గోయల్‌కు లేఖ రాశారు. అలాగే, ముడి పదార్థాల ధరలను నియంత్రించేందుకు కేంద్రం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆక్వా రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఫీడ్ ధరల పెరుగుదల కారణంగా రైతుల పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరిగిందని, ఒక్కో టన్ను ఫీడ్‌పై సుమారు రూ.25 వేల వరకు అదనపు భారం పడుతోందని లేఖలో పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రొయ్యల సాగు తగ్గే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ అవసరాలకు సరిపడా ముడి పదార్థాల లభ్యత ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు. సోయాబీన్ విల్, సోయా ఆయిల్ దిగుమతులపై సడలింపులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ల్గతులకు అందుబాటు ధరల్లో రొయ్యల ఫీడ్ లభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు. అలాగే, ఫీడ్ ధరల పర్యవేక్షణ కోసం ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు.

# చమురు సంక్షోభంతో పొదుపు మంత్రం

**కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను తగ్గించిన ప్రధాని...**
**అదేబాటలో హోంమంత్రి అమిత్ షా....**
**పలు రాష్ట్రాల సిఎంలు కూడా పొదుపుబాట....**

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా గత కొంతకాలంగా ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. చమురు దిగుమతులపై ఆధారపడ్డ అనేక దేశాల్లో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారతీయులు కూడా వృథా ఖర్చులు తగ్గించుకుని పొదుపు చర్యలను చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రధాని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు జాతీయ విడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ప్రధాని తన కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను సగానికి తగ్గించాలని ఆదేశించినట్టు జాతీయ విడియాలో కథనాలు వెలువడ్డాయి. అంతేకాకుండా, విద్యుత్ కార్ల వినియోగాన్ని పెంచాలని కూడా ప్రధాని సూచించినట్టు తెలుస్తోంది. విడియా కథనాల ప్రకారం, కాన్వాయ్‌లోని కార్ల సంఖ్యను 50 శాతం మేర తగ్గించాలని ప్రధాని భద్రత దళం స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్‌కు (ఎస్పీజీ) ఆదేశాలు అందాయి. భద్రతా ప్రొటోకాల్ పాటిస్తూనే పొదుపు చర్యలు చేపట్టాలని ఎస్పీజీకి సూచనలు వెళ్లినట్టు సమాచారం. ఈ దిశగా ఎస్పీజీ కార్యాచరణ మొదలెట్టినట్టు కూడా తెలుస్తోంది. తన కాన్వాయ్‌లో విద్యుత్ కార్ల సంఖ్యను పెంచేందుకు కూడా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ సూచించినట్టు తెలుస్తోంది. ఇందుకోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న కార్లనే వినియోగించాలని, కొత్తవి కొనవద్దని కూడా ప్రధాని స్పష్టం చేసినట్టు సమాచారం. ఇకపోతే హోంమంత్రి అమిత్ షా కూడా తన కాన్వాయ్‌లో వాహనాలను తగ్గించుకున్నట్లు వెల్లడించారు. ఇప్పుడున్న కాన్వాయ్‌లో దాదాపు సగం వరకు తగ్గించారని సమాచారం. ఇతర ప్రభుత్వ శాఖలు కూడా ఈ తరహా పొదుపు చర్యలకు సమాయత్తం అవుతున్నట్టు తెలుస్తోంది. ఇంధన పొదుపు కోసం ఏయే చర్యలు తీసుకోవాలనే దానిపై పలు శాఖలు సవిక్షలు జరుపుతున్నాయి. ఇక మధ్యప్రదేశ్, రాజస్థాన్ సీఎంల కాన్వాయ్ కుదింపునకు కూడా సన్నాహాలు జరుగుతున్నట్టు సమాచారం.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యం

**పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అనివార్యం**
**ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా చమురు ధరలు పెంచక తప్పదనిరిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చన్నారు. స్విట్జర్లాండ్‌లో స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఎఓఈ) నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగితే, ప్రభుత్వం ఆ భారాన్ని వినియోగదారుల పైకి బదిలీ చేసే అవకాశం ఉందని గవర్నర్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా వస్తువుల రవాణా ఖర్చులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను కోరారు. బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు వాయిదా వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి కేంద్రం పెంచింది. దీంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. గత కొంతకాలంగా చమురు ధరలూ పెంచుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# బంగారం, వెండిలపై కస్టమ్స్ డ్యూటీ పెంపి

**6నుంచి 15 శాతానికి పెంచిన కేంద్రం**

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తాజాగా పెంచింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను 5 శాతానికి పెంచింది. దీంతో, మొత్తం దిగుమతుల సుంకం 15 శాతానికి చేరింది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 95.75కి పతనమైన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచింది. బంగారం వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. వెండి వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశీయ అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇక ఈక్విటీ మార్కెట్‌లో రాబడులు మందగించిన నేపథ్యంలో గతేడాది భారత్‌లో బంగారానికి డిమాండ్ పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఆధారిత ఎక్స్‌చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 186 శాతం మేర పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నందున కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండి దిగుమతుల కట్టడి కోసం ఇటీవల ప్రభుత్వం 3 శాతం ఐజీఎస్టీ విధించింది. దీంతో, బ్యాంకులు దిగుమతులకు దాదాపు నెల రోజుల పాటు బ్రేక్ చెప్పాయి. ఫలితంగా ఏప్రిల్‌లో దిగుమతులు 30 ఏళ్ల నాటి కనిష్ఠాన్ని తాకాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునేందుకు దేశ ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ ఆదివారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

# లిఫ్ట్‌లో మరో చిన్నారి మృత్యువాత

**గచచిబౌలి హాస్టల్‌లో ఐదేళ్ల చిన్నారి మృతి**

**హైదరాబాద్, నేటిధాత్రి:** గచ్చిబౌలిలో తీరని విషాదం చోటుచేసుకుంది. లిఫ్టులో ఇరుక్కుని మరో చిన్నారి మృత్యువాత పడింది. గౌలిదొడ్డిలోని ఒక ఉమెన్స్ పీజీ హాస్టల్‌లో ఓ బాలిక లిఫ్ట్ లో ఇరుక్కుని మృతి చెందింది. వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఒక కుటుంబం ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి.. గౌలిదొడ్డి లోని మహి ఉమెన్స్ పీజీ హాస్టల్ లో వంట పనులు చేస్తూ జీవనం సాగిస్తోంది. ఆ కుటుంబానికి చెందిన ఐదేళ్ల చిన్నారి బిస్తూ గోష్, స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. బుధవారం ప్రమాదవశాత్తు అపార్ట్‌మెంట్‌లోని లిఫ్ట్ ఆ చిన్నారి గ్రౌండ్ ఫ్లోర్ నుండి ఐదో అంతస్తుకు వెళ్తున్న క్రమంలో.. మడవ అంతస్తు వద్ద చిన్నారి జుట్టు లిఫ్ట్ డోర్లలో ఇరుక్కుపోయింది. అది గమనించేలోపే లిఫ్ట్ కదలడంతో.. చిన్నారి తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న స్థానికులు డయల్ 100కు కాల్ చేయగా.. పోలీసులు, హైడ్రా, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన చిన్నారి మృతదేహాన్ని అత్యంత శ్రమతో బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం ఉందా? అనే కోణంలో విచారణ సాగుతోంది. ఐదేళ్ల చిన్నారి కళ్లముందే విగతజీవిగా మారడంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

# రాధన్ పండిట్ వెట్రివేల్ విషయంలో యటర్న్

**విమర్శలు రావడంతో నియామకాన్ని రద్దు చేసే ఉత్తర్వులు**

**చెన్నై, నేటిధాత్రి:** జ్యోతిష్యుడు రాధన్ పండిట్ వెట్రివేల్ విషయంలో తమిళనాడు సీఎం విజయ్ వెనక్కు తగ్గారు. ఆయనను తన ఓఎస్‌డీగా నియమిస్తూ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేశారు. ఒక జ్యోతిష్యుడిని ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా నియమించడం ఏమిటని ప్రతిపక్షాలు, మిత్రపక్షాల నుంచి విమర్శలు వచ్చిన నేపథ్యంలో సీఎం విజయ్ వెనక్కు తగ్గారు. వెట్రివేల్‌కు గతంలో ఇచ్చిన నియామక ఉత్తర్వులను రద్దు చేసినట్టు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు. తాజాగా అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో సీఎం విజయ్ నెగ్గిన విషయం తెలిసిందే. అయితే, విశ్వాస పరీక్షకు ముందు వీసీకే ఎమ్మెల్యే వాణి అర్సు ఓఎస్‌డీ అంశాన్ని లేవనెత్తారు. శాస్త్రీయత, తార్కిక ఆలోచనా ధోరణితో ముందుకు సాగాలని అన్నారు. మఢనమ్మకాలను పక్కనపెట్టాలని చెప్పారు. 'మన ప్రభుత్వం జ్యోతిష్యానికి కాక శాస్త్రీయ దృక్పథానికి ప్రాధాన్యం ఇవ్వాలి' అని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రాధన్ నియామక ఉత్తర్వులను ఉపసంహరించుకున్నామని ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్ దగ్గర విజయ్ జ్యోతిష సలహాలు తీసుకుంటుంటారు. ఎన్నికలకు ముందే ఆయన టీవీకే విజయాన్ని ఊహించారు. జయలలిత సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులకు కూడా ఆయన సలహాలు ఇచ్చేవారు. మంగళవారం ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారిగా వెట్రివేల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అయితే దీనిపై అన్ని పార్టీల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ విమర్శలపై విజయ్ స్పందిస్తూ.. ఆ నియామకాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఓఎస్డీ బాధ్యతల నుంచి వెట్రివేల్‌ను తప్పిస్తూ విజయ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బలపరీక్ష అనంతరం ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.

# పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

**▶▶వరుసగా ఐదోసారి సిఎంగా బాధ్యతలు... ▶▶ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజర్.... ▶▶ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని....**

**పుదుచ్చేరి, నేటిధాత్రి:** కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్.రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం విడియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరింతగా దృష్టి సారిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పుదుచ్చేరిని ప్రధాన అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు కూడా ఆయన తెలిపారు. పుదుచ్చేరిని సింగపూర్‌లా అభివృద్ధి చేయబోతున్నట్లు సీఎం రంగస్వామి ప్రకటించారు. పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. 'పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.రంగస్వామికి అభినందనలు. అక్కడ అభివృద్ధి ప్రస్థానాన్ని బలోపేతం చేసిన అనుభవజ్ఞుడైన, సమర్థవంతమైన పరిపాలకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారు. కొత్త మంత్రులు పురోగతికి దోహదపడతారని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను' అని మోదీ పోస్టు చేశారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకుంది. ఈ కూటమిలో సీఎం రంగస్వామికి చెందిన ఆల్ ఇండియా ఎనఆర్ కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకుంది. ఏఐఏడీఎంకే, ఎల్జేకే చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలైన డీఎంకే 5 స్థానాలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. ఇక, విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం రెండు స్థానాలతో ఖాతా తెరిచింది.

# బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు

**▶▶పశువుల అక్రమ రవాణాపై నిఘా.... ▶▶రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టుల ఏర్పాటు... ▶▶ఘర్షణలు తలెత్తకుండా కఠిన చర్యలకు ఆదేశం...**
**▶▶అధికారులతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్...**

**హైదరాబాద్, నేటిధాత్రి:** ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. అలాగే సోషల్ మీడియాలో పుకార్లు పుట్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కె. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూరెల్టీ టు యానిమల్స్ యాక్ట్-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతర్రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫిట్ టు ట్రాన్స్‌పోర్టేషన', 'ఫిట్ టు స్లాటర' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ హెచ్చరించారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి రాద్ధాంతం చేసే వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రెండు వర్గాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు. పోలీస్, మున్సిపల్, పశుసంవర్ధక, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని, ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవాలని సూచించారు. సీజ్ చేసిన పశువులను సంరక్షించేందుకు తగిన విస్తీర్ణంలో క్యాటిల్ పౌండ్లను ఏర్పాటు చేయాలని, అక్కడ పశువులకు అవసరమైన సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గందరగోళం సృష్టించేలా పోస్టులు పెట్టే వారిని స్టేషన్లకు పిలిపించి హెచ్చరించాలని చెప్పారు. గతంలో బక్రీద్ సందర్భంగా నమోదైన కేసులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. మున్సిపల్ అధికారులు బక్రీద్ పండుగ సందర్భంగా అప్రమత్తంగా ఉన్నారని స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్ తెలిపారు. కౌ స్లాటర్ యాక్ట్, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ క్రూరెల్టీ చట్టాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కె. ఇలంబర్తి మాట్లాడుతూ, పశువుల రవాణాకు సంబంధించిన సర్టిఫికెట్లు జారీ చేసేందుకు వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో వెటర్నరీ డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపీ, శాంతిభద్రతల డీజీపీ మహేశ్ ఎం. భగవత్, ఐజీలు చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, కార్తికేయ, ఇంటెలిజెన్స్ డీఐజీ భాస్కరన్ తదితరులు తగు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, అన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# నీట్ పేపర్ లీక్‌లో సిబిఐ దూకుడు

**దేశంలో ఏకకాలంలో సోదాలు....ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ప్రకటన**

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీబీఐ అధికారులు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. నీట్ యజీ-2026 పేపర్ లీక్ కేసులో సీబీఐ తన దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారికంగా ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహిస్తోంది. ఈ లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను బయటకు తీసుకురావడానికి అధికారులు కృషి చేస్తున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక బృందాలు రాజస్థాన్, హరియాణా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. సోదాల సమయంలో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డాక్యుమెంట్లు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ప్రశ్నాపత్రం లీక్, మధ్యవర్తుల వ్యవస్థ, భారీ మొత్తాల్లో డబ్బుల లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ వ్యవహారంలో పరీక్షకు ముందుగానేకొందరు అభ్యర్థులకు ప్రశ్నాపత్రం అందించినట్లు అనుమానిస్తున్నారు. సీబీఐ అధికారులు ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందినవారు కాగా, ఒకరు హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తి. మరొకరు మహారాష్ట్ర లోని నాసిక్ ప్రాంతానికి చెందినవారు. అరెస్టయిన వ్యక్తులు ప్రశ్నాపత్రం సేకరణ, పంపిణీ, అభ్యర్థులతో సంబంధాలు ఏర్పరచడం వంటి కీలక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారిస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జమ్వా రామ్‌గఢ్ ప్రాంతానికి చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్ సోదరులను సీబీఐ అధికారులు బుధవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు అనుమానిస్తున్నారు. వారి ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పలు డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, అభ్యర్థుల జాబితాలు లభించినట్లు సమాచారం. వీరి ద్వారా మరికొందరు అనుమానితుల వివరాలు కూడా సీబీఐకి లభించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లో సోదాలు కొనసాగుతుండగానే మహారాష్ట్రలో కూడా సీబీఐ తన దర్యాప్తును విస్తరించింది. అక్కడ ఇద్దరు మహిళలను అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మహిళలు అభ్యర్థులు, మధ్యవర్తుల మధ్య సంబంధాలు ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ విడియా కమ?యనికేషన్‌లను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారం అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు. బుధవారం దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు సహా పలు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. దిల్లీలోని 'జాతీయ పరీక్షల సంస్థ' (ఎన్‌టీఏ) ప్రధాన కార్యాలయాన్నీ సందర్శించి.. రద్దయిన పరీక్షకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను సేకరించింది. ఈ పరీక్షా ప్రక్రియలో పాలుపంచుకున్న అధికారులతో సీబీఐ బృందం మాట్లాడినట్లు అధికారులు తెలిపారు. ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో.. ఈ నెల 3న నిర్వహించిన నీట్-యజీ పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసిన విషయం తెలిసిందే.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం 2004-2026

## "నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మున్ముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY 2004-2026 వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# బరువు తగ్గేందుకు ఉపకరించే పానీయాలివే..!

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. అయితే భోజన సమయాల మధ్య విరామంలో నిర్దిష్ట పానీయాలను తీసుకోవడం ద్వారా జీవక్రియల వేగం పెరిగి, ఆకలి తగ్గించడంతో పాటు హైడ్రేషన్ లెవెల్స్ సరిగ్గా మెయింటెన్ చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ డ్రింక్స్‌తో బరువు తగ్గే ప్రక్రియ కూడా సులభతరమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌ను అనుసరిస్తూనే ఈ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. జీవక్రియలు వేగం పుంజుకునేందుకు తగినంత నీరు తీసుకోవడం తప్పనిసరి. నీరు అధికంగా తీసుకోవడం ద్వారా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతో అతిగా తినేందుకు మొగ్గుచూపరు. ఇక కెటచిన్స్, కేఫిన్ వంటి మెటబాలిజం ప్రేరేపించి, కొవ్వును కరిగించే పదార్థాలు పుష్కలంగా ఉండే గ్రీన్ టీ శరీరానికి మేలు చేస్తుంది.

మీల్స్ మధ్య గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చు. ఇక బ్లాక్ కాఫీ షుగర్, క్రీమ్ లేకుండా తీసుకుంటే తక్కువ క్యాలరీలు, కేఫిన్ అధికంగా ఉండటం వల్ల మెటబాలిజం మెరుగై బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. తక్షణ శక్తినిచ్చే కొబ్బరి నీళ్లు కూడా బరువు తగ్గేందుకు, మెటబాలిజం వేగం పుంజుకునేందుకు ఉపకరిస్తాయి. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ అనుసరించే సమయంలో తీసుకోవాల్సిన పానీయాల విషయానికి వస్తే..

**వాటర్‌జి**
**గ్రీన్ టీ**
**బ్లాక్ కాఫీ**
**వాటర్ సైడర్ వినిగర్ వాటర్**
**హెర్బల్ టీ**
**ఎలక్ట్రోలైట్ వాటర్**
**కొబ్బరి నీరు**
**లెమన్ వాటర్**





## పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా

మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.

కారణాలు గుర్తించాలి

మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్థాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటివీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చోవడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

### తగినంత హైడ్రేషన్

పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపోయి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించాలి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

### విరామం తీసుకోవాలి

తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.

### ఉపశమన పద్ధతులు

మైగ్రేన్స్‌కు ఒత్తిడి కూడా ఓ కారణమే. బళ్లలో కూడా పిల్లలకు ఒత్తిడి వాతావరణం ఉంటుంది. కాబట్టి, గట్టిగా గాలి పీల్చుకోవడం, విజువలైజ్ చేసుకోవడం లాంటి వ్యాయామాలను పిల్లలు చేస్తూ ఉండాలి. దీంతో ఒత్తిడి కాస్త తగ్గిపోతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### ఆరోగ్యకరమైన స్నాక్స్

తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి. మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.



## శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.

### ఓ పాఠకురాలు

వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ొ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు. ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ొ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ొ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

# ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం..
# సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!



శావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ొ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ొ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హోలీ రంగులంత వైవిధ్యం.

ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ొ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు



ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.

ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

నిండైన రంగుల్లో






సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.

రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.



## రోజూ ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి..

అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు

ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..

అరటి పండును నెలరోజులు తింటే..

అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అరటిపండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.

పోషకాలు..

ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.

కేలరీలు.. 105
కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు
ఫైబర్.. 3 గ్రాములు
చక్కెరలు.. 14 గ్రాములు
ప్రోటీన్.. 1గ్రాము
సోడియం.. 1.18 మి.గ్రా
పొటాషియం.. 4.22మి.గ్రా

అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రాగులు తింటే ఎన్నో లాభాలు?



రాగులు చిరు ధాన్యాలలో ఒకటి. వీటిని ఫింగర్ మిల్లెట్ అని పిలుస్తారు. రాగులలో కాల్షియం, ఐరన్ తో పాటూ బోలెడు పోషకాలు ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో రాగులను రాగి సంగటి, రాగి అంబలి తయారు చేసుకుని తీసుకుంటారు. మరికొందరు రాగి రొట్టెలు, రాగి లడ్డులూ, రాగి పిండితో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకుని తింటారు. అయిచే రాగులను ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..

రాగులలో ఐరన్, కాల్షియం, ప్రోటీన్, భాస్వరం, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని చేకూర్చడంతో పాటూ మలబద్ధకాన్ని నివారిస్తుంది.

రాగులు సహజమైన గ్లూటెన్ ఫ్రీ ఆహారం. గ్లూటెన్ సైడ్ ఎఫెక్ట్స్ లేదా అలెర్జీ ఉన్నవారు, ఉదరకుహుర వ్యాధి ఉన్నవారు రాగులను తీసుకోవచ్చు. ఇది పోషకాల శోషణను పెంచుతుంది. పాలు తీసుకోలేని వారు రాగులు తీసుకోవండ వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాల్షియం, పాస్పరస్, మెగ్నీషియం ను ఇది అందిస్తుంది.

రాగులలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఈ కారణంగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తుంది. అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.


మధుమేహం ఉన్నవారికి రాగులు చాలా అద్భుతమైన ధాన్యం. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ కార్బోహైడ్రేట్స్ ను నెమ్మదిగా గ్రహించేలా చేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ గా ఉండటంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే అమైనో యాసిడ్స్ ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది.

రాగులలో పాలీఫెనాల్స్, టానిన్లు, పైటేట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, మెదడు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# రోజూ ఉదయాన్నే ఓట్ మీల్ తింటే ఏం జరుగుతుంది?

### ఆహార నిపుణులు చెప్పిన నిజాలివీ..!





ఆహారం శరీరానికి శక్తి వనరు. ప్రతి ప్రాణికి ఆహారం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఆరోగ్యకరమైన ఆహారంలో చాలా ఎంపికలు ఉన్నాయి. వాటిలో ఓట్ మీల్ కూడా ఒకటి. ఈ మద్య కాలంలో డైటింగ్ చేసేవారు ఎక్కువగా ఓట్ మీల్ ను తీసుకుంటున్నారు. అయితే ఓట్ మీల్ ను ప్రతి రోజూ ఉదాయాన్నే తీసుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

### పోషకాలు..

ఓట్ మీల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, జింక్, మెగ్నీషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి పోషణను ఇస్తాయి.

### జీర్ణశక్తి..

ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఓట్ మీల్ తీసుకునే వారి జీర్ణశక్తి బలంగా ఉంటుంది.

### బరువు..

బరువు తగ్గాలని అనుకునేవారు ఓట్ మీల్ తీసుకుంటే చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఓట్ మీల్ లో భాగంగా తీసుకునే పండ్ల వల్ల శరీరానికి అదనపు ఫైబర్, విటమిన్లు కూడా అందుతాయి. ఇవన్నీ బరువు తగ్గడంలో సహాయంగా ఉంటాయి.

### గుండె ఆరోగ్యం..

ఓట్ మీల్ లో కరికే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### ఎనర్జీ..

ఓట్ మీల్ లో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఓట్ మీల్ తీసుకుంటే రోజంతా ఎనర్జిటిక్ గా ఉండవచ్చు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# తహసీల్దార్ చుట్టూ 'హరితవనం' ఉచ్చు?






## హెచ్.ఎస్.ఎస్ ఇన్‌ఫ్రా ఆగడాలకు అడ్డుకట్టేది?

## నాగల్ గిద్దలో భూ ఆక్రమణలు?























నేటిధాత్రి, సంగారెడ్డి :

సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలం మోర్గి గ్రామ పరిధిలో రియల్ ఎస్టేట్ దందా నిబంధనలను చెరిపేస్తోంది. సర్వే నంబర్ 16లో 'హెచ్.ఎస్.ఎస్ ఇన్‌ఫ్రా' ఆధ్వర్యంలో వెలిసిన "హరితవనం" వెంచర్ అక్రమాల పుట్టగా మారింది. ప్రభుత్వ చట్టాలను, భూ నియమాలను తుంగలో తొక్కుతూ పలు అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల ముందే నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నా సంబంధిత శాఖలు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నాయని గ్రామస్థులు మండిపడుతున్నారు.

### పి.ఓ.టి చట్టాన్ని ఉల్లంఘిస్తూ అసైన్డ్ భూమిపై అక్రమ రోడ్డు నిర్మాణం:

దళితులకు కేటాయించిన సర్వే నెం. 23 అసైన్డ్ భూమిని వెంచర్ నిర్వాహకులు ఆక్రమించి వెంచర్‌లోకి వెళ్లేందుకు రోడ్డు వేశారని ఆరోపణలు ఉన్నాయి. అసైన్డ్ ల్యాండ్స్ ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్ యాక్ట్ -- 1977 ప్రకారం అసైన్డ్ భూమిని వ్యవసాయేతర అవసరాలకు వాడడం, విక్రయించడం, ఆక్రమించడం నిషేధం. అయినప్పటికీ పి.ఓ.టి చట్టాన్ని ఉల్లంఘించి రోడ్డు నిర్మించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

గతంలో ఇదే భూమిపై రెవెన్యూ అధికారులు సర్వే చేసి అక్రమ రోడ్డును మూసివేయించారు. అయితే ఇప్పుడు అదే స్థలంలో మళ్లీ రోడ్డు నిర్మించి ప్లాట్ల విక్రయాలు సాగిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది.

"అప్పట్లో అక్రమమని తేల్చిన అధికారులే ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదు. పి.ఓ.టి చట్టం అధికారులకు చుట్టమైందా? తహసీల్దార్ మారితే చట్టం మారుతుందా?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

### పంచాయతీ రాజ్ చట్టం, నాలా నిబంధనల ఉల్లంఘన:

వెంచర్ పేరుతో జరుగుతున్న అక్రమ ప్లాటింగ్‌పై పంచాయతీ కార్యదర్శి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. లేఅవుట్‌లో గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10 శాతం గిఫ్ట్ భూమి ఎక్కడా కనిపించడం లేదు. నాలా మార్పిడి లేకుండానే ఫామ్‌ల్యాండ్‌లో రాళ్లు వేసి ప్లాటింగ్ చేసి అమ్మకాలు జరుగుతున్నాయి.

రూ.30 లక్షల వరకు నాలా ఎగవేత జరిగినట్లు సమాచారం. నాలా ఎగవేతపై 50 శాతం జరిమానా విధించాల్సి ఉండగా పంచాయతీ కార్యాలయం నుంచి ఎలాంటి నోటీసులు వెళ్లలేదని తెలుస్తోంది. పంచాయతీ రాజ్ చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### తహసీల్దార్, డీపీవోల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి?

అక్రమ వెంచర్, అసైన్డ్ భూమి ఆక్రమణ, పి.ఓ.టి చట్టం ఉల్లంఘన, నాలా ఎగవేతపై తహసీల్దార్ కార్యాలయం, డీపీవో కార్యాలయం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. చట్ట ఉల్లంఘనలు స్పష్టంగా కనిపిస్తున్నా ఉన్నతాధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

"ఫామ్‌ల్యాండ్ పేరుతో ప్లాటింగ్ చేయడం చట్టవిరుద్ధం. అయినా గజాల్లో అమ్మకాలు చేసి 1 గుంట, 2 గుంటలకూ యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. అధికారుల మౌనం రియల్టర్లకు వరంగా మారింది" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### హైడ్రా, రేరా హెచ్చరికలను బేఖాతరు:

"ఫామ్‌ల్యాండ్ కొనొద్దు.. అమ్మొద్దు" అంటూ హైడ్రా పదే పదే హెచ్చరిస్తున్నా, రియల్ ఎస్టేట్ నిర్వాహకులు మాత్రం "డీటీసీపీ / హెచ్‌ఎండీఏ కంటే ఫామ్‌ల్యాండే మిన్న" అంటూ ప్రచారం చేస్తున్నారు. రేరా నిబంధనలు లేకుండానే ప్లాట్లను విక్రయిస్తుండటంతో భవిష్యత్తులో కొనుగోలుదారులకు పొజిషన్ సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతోంది.

ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

"ఫామ్‌ల్యాండ్ కొనొద్దు, అమ్మొద్దు" అంటూ హైడ్రా వంటి సంస్థలు హెచ్చరికలు జారీ చేస్తున్నా, రియల్ ఎస్టేట్ నిర్వాహకుల తీరు మాత్రం మారడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. డీటీసీపీ, హెచ్‌ఎండీఏ అనుమతులు లేకుండానే "ఫామ్‌ల్యాండ్‌నే భవిష్యత్ పెట్టుబడి" అంటూ ప్రచారం చేసి అమాయక ప్రజలను ఆకర్షిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

భవిష్యత్తులో కొనుగోలుదారులకు పొజిషన్ లభిస్తుందా? రిజిస్ట్రేషన్లకు చట్టబద్ధత ఉంటుందా? రేరా నిబంధనలు వర్తించవా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సర్వే నంబర్ 16లో జరుగుతున్న వ్యవహారాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## నాగల్‌గిద్దలో "హరితవనం వెంచర్" అక్రమాలపై నేటిధాత్రిలో వరుస కథనాలు

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999